ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.23.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతరిక్ష రంగంలో మన దేశం సాధిస్తున్న పురోగతితో సామాన్య ప్రజల జీవనశైలి సులభతరం అయిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. గత రాత్రి మరణించిన సీపీఐ అగ్రనేత సురవరం సుధాకరరెడ్డి భౌతిక కాయాన్ని హైదరాబాద్ లోని గాంధి ఆసుపత్రికి అప్పగించనున్నారు.
3. పంజాబ్ లో ఎల్పీజీ ట్యాంకర్ అగ్ని ప్రమాదం సంఘటనలో ఇద్దరు మృతి చెందగా, 23 మంది తీవ్రంగా గాయపడ్డారు.
4. బల్గేరియాలో జరిగిన మహిళల U20 ప్రపంచ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్ పోటీలో మన దేశ క్రీడాకారిణి కాజల్ డోచక్ బంగారు పతకం సాధించారు.

---------------------

**NATIONAL SPACE DAY**

దేశ వ్యాప్తంగా ఈరోజు రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 2023 ఆగస్టు 23న చంద్రయాన్-3 మిషన్ ద్వారా విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడిపై దిగి, ప్రజ్ఞాన్ రోవర్ ను మోహరించిన సందర్భంగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 మిషన్ దిగడం ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. దీంతో మన దేశం చంద్రుని ఉపరితలంపై దిగిన నాల్గవ దేశంగా నిలిచింది. దక్షిణ ధ్రువం దగ్గర దిగిన మొదటి దేశంగా నిలిచింది.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అంతరిక్షరంగ శాస్త్రవేత్తలు దేశంలోని యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అతి తక్కువ కాలంలో యువతలో జాతీయ అంతరిక్ష

దినోత్సవం, ఉత్సాహపూరితమైన వేడుకగా మారిందని వీడియో సందేశంలో మోదీ పేర్కొన్నారు. ఈరోజు భారత్ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలైన సెమీ క్రయోజెనిక్ ఇంజన్స్, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ రంగాల్లో వేగంగా అభివృద్ధి పురోగతి సాధిస్తుందని, త్వరలో గగన్ యాన్ మిషన్ ను కూడా ప్రయోగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో భారత్ తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంటుందని ప్రధానమంత్రి అన్నారు. అంతరిక్ష రంగంలో ఈరోజు అంతరిక్ష రంగంలో మన దేశం సాధిస్తున్న పురోగతితో సామాన్య ప్రజల జీవనశైలి మరింత సులభతరం అయిందని ప్రధానమంత్రి అన్నారు.

**SB PM MODI**

**NSD**

---------------------

**CPI LEADER-DEMISE**

సీపీఐ అగ్రనేత సురవరం సుధాకరరెడ్డి గత రాత్రి హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన వయసు 83 సంవత్సరాలు. ఆయన నల్లగొండ లోక్ సభ స్థానం నుంచి 1998, 2004 ఎన్నికల్లో గెలిచారు. 2012-19 మధ్య కాలంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సీపీఐలో దిగువ స్థాయి నుంచి క్రమంగా ఎదుగుతూ ఏడేళ్ల పాటు జాతీయ స్థాయిలో పార్టీకి నాయకత్వం వహించారు. అయన అందించిన సేవలు తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా వామపక్ష రాజకీయాలను ప్రభావితం చేశాయి. అంకితభావం గల పార్లమెంటేరియన్ గా, అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుపడిన న్యాయవాదిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారు. సుధాకరరెడ్డి మృతికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, తదితరులు సంతాపం తెలిపారు. కాగా ఆయన భౌతికకాయన్ని హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి అప్పగించనున్నారు.

**NSD**

---------------------

**PM-JAPAN-CHINA VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 29 నుండి నాలుగు రోజుల పాటు జపాన్, చైనాలలో పర్యటిస్తారు. ఈనెల 29 నుండి 30 వరకు 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో నరేంద్రమోదీ పాల్గొంటారు. కాగా, ప్రధానమంత్రి మోదీ జపాన్ లో పర్యటించబోవడం ఇది ఎనిమిదవసారి. జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబాతో మొదటి శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తారు. ఈ పర్యటన సందర్భంగా ఇరువురు నేతలు రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణలతో సహ్ భారత్, జపాన్ మధ్య ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని సమీక్షిస్తారు. ముఖ్యమైన ప్రాంతీయ, భౌగోళిక అంశాలపై కూడా వారు చర్చిస్తారు.

తన పర్యటన రెండవ దశలో, ప్రధానమంత్రి ఈనెల 31వ తేదీ నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి చైనాకు వెళతారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో, ప్రధానమంత్రి అనేక మంది ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించనున్నారు.

**NSD**

--------------------

**PM-SEMICON INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ వచ్చే నెల 2న న్యూఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025 నాల్గవ ఎడిషన్‌ను ప్రారంభిస్తారు. మూడు రోజుల కార్యక్రమంలో మైక్రో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ సప్లై చైన్ విషయంలో దేశంలో పెరుగుతున్న సామర్థ్యాలు, ఆశయాలను ప్రదర్శించడం జరుగుతుంది. న్యూఢిల్లీలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్ కృష్ణన్ మాట్లాడుతూ...

**(BYTE - ఎస్ కృష్ణన్)**

**NSD**

--------------------

**BIHAR TEXTILES SUMMIT**

భారతదేశ అభివృద్ధి చరిత్రలో సాంకేతిక జౌళి పాత్ర సహకారాన్ని చర్చించేందుకు బీహార్ లోని పాట్నాలో ఈరోజు టెక్నికల్ టెక్స్ టైల్ పై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. పాట్నా లోని గ్యాన్ భవన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సింథటిక్ ఫైబర్ ల పాత్రపై ప్రభుత్వ విభాగాలు, పారిశ్రామిక సంస్థలు, అంకుర పరిశ్రమల పరిశోధకులు, ఇతర బాగస్వాములు చర్చించారు. దేశం వేగంగా అభివృద్ధి చెందేందుకు కీలక రంగాలైన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పర్యావరణ సుస్థిరతలో సాంకేతిక జౌళి కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు, భాగస్వాములు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, ఆ శాఖ సహాయ శాఖ మంత్రి పబిత్రా మార్గరిటా, బీహార్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రవణ్ కుమార్, తదిరులు పాల్గొన్నారు.

**NSD**

---------------------

**DAY UTTARAKHAND CLOUD BURST**

ఉత్తరాఖండ్ లోని చమోలీ జిల్లాలో గత రాత్రి భారీ వర్షం కారణంగా మేఘ విస్ఫోటనం సంభవించింది. దీంతో తరానీ తహసిల్ సమీపంలోని సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ నివాసంతో సహా భవనాలు, దుకాణాలు, ప్రభుత్వ ప్రాంగణాలు ఎద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. కేదర్ బాగ్గార్, చిపాడో ప్రాంతాలు భారీ వర్షం కారణంగా ప్రభావితం అయ్యాయి. ఈ నేపధ్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలు, 12వ తరగతి వరకు పాఠశాలలకు జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర విపత్తు స్పందన దళం SDRF ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపడుతున్నాయని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు మెజిస్ట్రేట్ వివేక్ ప్రకాష్ ఆకాశవాణితో మాట్లాడుతూ... బాధితుల కోసం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**బైట్ ... వివేక్ ప్రకాష్**

**NSD**

---------------------

**PUNJAB-LPG TANKAR BLAST**

పంజాబ్ లోని హోషియార్ పూర్ లో గత రాత్రి సంభవించిన పేలుడు కారణంగా లోడ్ చేసి ఉన్న ఎల్పీజీ ట్యాంకర్ అగ్ని ప్రమాదానికి గుర్తై ఇద్దరు మరణించగా, 23 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికంగా ఉన్న ఇళ్లు, దుకాణాల్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్థి నష్టం వాటిల్లిందని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఈ ఘటనలో గాయపడ్డ 23 మంది క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని హోషియార్ పూర్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కులీ సింగ్ తెలిపారు. వీరిలో 15 మందిని స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు.

**NSD**

--------------------

**WRESTLING**

నిన్న బల్గేరియాలోని సమోకోవ్‌లో జరిగిన మహిళల U20 ప్రపంచ ఛాంపియన్‌షిప్ రెజ్లింగ్ పోటీలో మన దేశ క్రీడాకారిణి కాజల్ డోచక్ బంగారు పతకం గెలుచుకోగా, శ్రుతి, సారిక కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ప్రస్తుత అండర్-20 ఆసియా ఛాంపియన్ అయిన, 17 ఏళ్ల హర్యానా కుస్తీ క్రీడాకారిణి కాజల్ 72 కిలోల విభాగంలో ఫైనల్‌లో చైనాకు చెందిన యుకి లియును 8-6 తేడాతో ఓడించారు. మహిళల 53 కిలోల విభాగంలో సారిక పోలాండ్‌కు చెందిన ఇలోనా వాల్చుక్‌పై టెక్నికల్ సుపీరియారిటీ విజయంతో కాంస్యం, 50 కిలోల విభాగంలో శృతి జర్మనీకి చెందిన జోసెఫిన్ రెంచ్‌ను 6-0 తేడాతో ఓడించి కాంస్యం సాధించారు. పురుషుల గ్రీకో-రోమన్ 60 కిలోల విభాగంలో, మన దేశ సూరజ్ ఫ్రాన్స్ కు చెందిన లూకాస్ గో గ్రాసోను ఓడించి కాంస్యం గెలుచుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన పోటీలలో భారత రెజ్లర్లు తొమ్మిది పతకాలు - రెండు స్వర్ణాలు, నాలుగు రజతాలు, మూడు కాంస్య పతకాలు గెలుచుకున్నారు.

**NSD**

--------------------

**జీఎస్టీ కౌన్సిల్**

జీఎస్టీ మండలి 56 వ సమావేశం వచ్చే నెల 3, 4వ తేదిల్లో న్యూఢిల్లీలో జరుగుతుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. కాగా, గత ఏడాది డిసెంబర్ లో రాజస్థాన్ లోని జైసల్మేర్ లో జీఎస్టీ మండలి సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో వడ్ల పేలాలపై 5 శాతం తగ్గింపుతో సహా వస్తువులు, సేవల పన్ను జీఎస్టీకి సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

**NSD**

--------------------

**IMD-WEATHER**

ఈరోజు తూర్పు రాజస్థాన్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు, మూడు రోజుల్లో దేశంలోని ఢిల్లీ, హర్యానా, బీహార్, చత్తీస్ గడ్, జార్ఖండ్, గుజరాత్, చండీఘఢ్, పంజాబ్, ఉత్తరాఖండ్, పశ్చిమ మధ్యప్రదేశ్, రాజస్థాన్ లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. ఒడిస్సా, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కూడా ఇవే పరిస్థితులు నెలకొంటాయని పేర్కొంది.

**NSD**

--------------------

**GAURAV::KAVITA EP-I 22.08.2025**

**REV. PM-KOLKATA RALLY**

Prime Minister Narendra Modi said 'Atmanirbhar Bharat' is the motto of the time and highlighted India'strength under Operation Sindoor terror infrastructure in Pakistan. Addressing a public rally, the Paribartan Sankalp Sabha, in Kolkata this evening, the Prime Minister highlighted that the Ichapore Ordnance Factory is contributing to making India self-reliant while generating employment. Mr. Modi criticized the Trinamool Congress government in West Bengal, alleging he that crime and corruption have become the identity of the Trinamool Congress. Mr. Modi said the TMC government declined to join the Smart City Mission, resulting in people of West Bengal being deprived of the benefits of various development projects.

**<><><><>CB/KALYAN LAHA/ KOLKATA/ MAIL/ 1947 HRS.**

**SWATI MP-I 23.08.2025**

**NATIONAL SPACE DAY**

The second National Space Day is being celebrated across the country today. The day commemorates the successful soft landing of the Chandrayaan-3 Mission's Vikram Lander and the deployment of the Pragyan Rover on the Moon on 23rd of August 2023. India's achievement of landing near the Moon's South Pole marks a significant milestone, making us the fourth nation to land on the Moon's surface and the first to reach near the South Pole. The theme for this year's celebration is "Aryabhatta to Gaganyaan: Ancient Wisdom to Infinite Possibilities."

As part of the celebrations, Indian Space Research Organisation (ISRO) hosted the National Space Meet 2.0 in New Delhi yesterday. The meet brought together several Ministries, Private Stakeholders, Academia, Startups, and Experts to shape the next decade of India’s space applications roadmap. It featured 10 breakout sessions that engaged hundreds of experts who, over the past four months, worked closely with Ministries, Departments, State Governments, and ISRO to identify hundreds of use cases for immediate and future implementation.

Speaking at the concluding session of the event, Principal Secretary to the Prime Minister P.K. Mishra hailed India’s space journey and emphasized that the meet comprised the whole-of-government approach, from agriculture and health to disaster management and climate resilience. Mr Mishra said that space is not about conquering the stars, it is about improving life on earth. Mr Mishra also noted that reforms and policies have unlocked unprecedented opportunities in India’s space reforms with its startup expanding from two in 2014 to more than 350 startups at present.

Speaking on the occasion, ISRO Chairman,V. Narayanan highlighted India’s remarkable space journey from the rocket launches at Thumba in 1963 to today’s global recognition of India’s leadership in space. He said that capability augmentation and deeper private sector integration in line with space sector reforms will make significant contributions to Viksit Bharat 2047.

**PIB/CB/PALLAVI/DRISHTI/0447 HRS**

**SWATI MP-I 23.08.2025**

**PM-SEMICON INDIA**

Prime Minister Narendra Modi will inaugurate the fourth edition of Semicon India 2025 in New Delhi on 2nd of next month. The three-day event aims to showcase the country's growing capabilities and ambitions in the microelectronics and semiconductor value chain. Addressing a press conference in New Delhi yesterday, Secretary of Ministry of Electronic and Information Technology, S Krishnan said, for the first time, the exhibition will feature four International Pavilions from Japan, South Korea, Singapore, and Malaysia. He added that 350 exhibiting companies from 18 countries and regions will showcase their products. Mr. Krishnan also mentioned that nine states will participate in the event.

**(BYTE - S KRISHNAN IN MAIL)**

SEMICON India 2025 aims to catalyse global collaboration, support domestic innovation, and strengthen India's role as a trusted, scalable, and competitive electronics manufacturing hub. It represents one of the country's strongest whole-of-nation efforts toward building a world-class semiconductor industry. The event will also feature a dedicated Semiconductor Design Startup Pavilion, offering a platform for innovation-led chip design enterprises. <><><>

**CB/DIPENDRA/0410**

**SWATI MP-I 23.08.2025**

**PM-JAPAN-CHINA VISIT**

Prime Minister Narendra Modi will embark on a four-day visit to Japan and China from 29th of this month. Mr Modi will visit Japan from 29th to 30th of August to participate in the 15th India-Japan Annual Summit. This will be Prime Minister Modi's eighth visit to Japan, and the first Summit with Prime Minister of Japan Shigeru Ishiba. During Mr Modi's visit, the two Prime Ministers will review the special strategic and global partnership between India and Japan, including defense, security, trade and economy, technology and innovation. They will also discuss issues of regional and global importance.

In the second leg of his visit, Prime Minister Modi will travel to China from 31st August to 1st next month to attend the Shanghai Cooperation organization Summit in Tianjin. On the sidelines of the Summit, Prime

Minister Modi is expected to hold bilateral meetings with several global leaders. India has been a member of SCO since 2017. It held the presidency of the Council of Heads of State of SCO during 2022-23. <><><>

**CB/BHUPENDRA/0406**

**SWATI MP-I 23.08.2025**

**FERTILIZER-PRODUCTION**

The government has said that fertiliser availability is comfortable across states during the ongoing Kharif season. According to the Chemicals and Fertilizers Ministry, total Urea availability is 183 lakh metric tonnes against the pro-rata requirement of 143 lakh metrictonnes, and 155 lakh metric tonnes is already sold. The Ministry said, Diammonium Phosphate (DAP) availability is 49 lakh metric tonnes against a pro-rata requirement of 45 lakh metric tonnes and sale of 33 lakh metric tonnes has taken place. Domestic fertilizers production has seen unprecedented growth in the past 10 years with the record Urea production. According to the Ministry, over 306 lakh metric tonnes urea production was recorded in the year 2024-25, with a growth of 35 per cent in comparison to production achieved in the year 2013-14. Over 227 lakh metric tonnes of Urea production was recorded in the year 2013-14.

The Ministry said, production of Diammonium Phosphate (DAP) and Nitrogen, Phosphorus, and Potassium (NPKS) fertilizers have grown from over 110 lakh metric tonnes to more than 158 lakh metric tonnes during the same period. The Ministry highlighted that despite the geo-political situation which affected the supplies offertilizers to the country, the government has taken step to provide relief to the farmers by providing subsidies on fertilizers. Farmers are getting 45 kilogram Urea bag at MRP of 242 rupees and DAP bag at 1350 rupees.

The Department of Fertilizers has ensured uninterrupted availability of Urea across thecountry by maximizing domestic production and procurement through global tenders. States are advised to ensure effective action against black marketing,hoarding, over-pricing and diversion of fertilizers.

The government has stressed that it is committed to ensure the timely and equitable availability of fertilizers to all farmers. <><><>

**CB/BHUPENDRA/ARZOO/0546 HRS**

**SWATI MP-I 23.08.2025**

**CPI LEADER-DEMISE**

Senior Communist leader and former MP Suravaram Sudhakar Reddy passed away in Hyderabad late last evening while undergoing treatment at a private hospital in the city. He was 83.

A stalwart of the Communist Party of India (CPI), he served as the party's general secretary from 2012 to 2019 and was widely respected for his unwavering commitment to workers' rights and social justice. He was elected twice as the Member of Parliament from Nalgonda constituency, in 1998 and 2004

Born in Mahbubnagar district, Sudhakar Reddy's political journey began as a student leader in Kurnool and grew steadily as he took on leadership roles in the CPI, culminating in his national leadership for seven years. Sudhakar Reddy's contributions left a lasting impact on leftist politics in Telangana and across the country. He will be remembered as a dedicated parliamentarian and a passionate advocate for the rights of the marginalised.

<><><>**CB/M S LAKSHMI/HYDERABAD/MAIL/0429 HRS**

**GAURAV EP-I 22.08.2025**

**VP-NOMINATIONS**

A total of 68 nominations filed by 46 candidates have been received for the upcoming Vice-Presidential Election. Out of these 68 nomination papers, 28 nomination papers filed by 19 candidates were rejected under the Presidential and Vice-Presidential Elections Act, 1952.

In a statement the office of Returning Officer for the Vice-Presidential Election, 2025 and Secretary-General of Rajya Sabha said that 40 nominations of 27 candidates were taken for scrutiny today.

The Vice Presidential Election is scheduled to be held on 9th of next month. NDA has chosen CP Radhakrishnan as its Vice Presidential candidate, while the opposition INDIA bloc has fielded former Supreme Court Judge B Sudershan Reddy. The election has been necessitated due to the resignation of Jagdeep Dhankhar who tendered his resignation last month citing health reasons. This will be the 17th Vice Presidential election. The Vice-President is elected by an Electoral College, which consists of the members of the Lok Sabha and Rajya Sabha.

**<><><> PALLAVI/2029 HRS**
**SWATI MP-II 23.08.2025**

**WRESTLING**

In Wrestling, India's Kajal Dochak won a gold medal at the U20 World Championships while Shruti and Saarika grabbed bronze medals in the women's event at Samokov in Bulgaria yesterday.

Reigning Under-20 Asian champion, 17-year-old Haryana wrestler Kajal battle past China's Yuqi Liu 8-6 in a stiff 72kg final. Saarika secured bronze in women’s 53kg category with a technical superiority win over Poland’s Ilona Valchuk. Shruti earned bronze in the 50kg category, defeating Germany’s Josephine Wrench 6-0.

In the men’s Greco-Roman 60kg category, Suraj clinched bronze by overcoming France’s Lucas Go Grasso. So far, Indian wrestlers have won nine medals - two gold, four silver and three bronze - at the ongoing championships.

<><><>**CB/SN DAS/NET/0420**